TELANGANA MUCHATLU

తెలంగాణ ముచ్చట్లు

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ సంపుటి : 2 సంచిక : 292 మంగళవారం 15 - 04 - 2025 పేజీలు : 08 వెల : 5

www.telanganamuchatlu.in



విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209


# వందేళ్ల భూభారతి

## భూ భారతిని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



**తెలంగాణ ముచ్చట్లు :** హైదరాబాద్, ఏప్రిల్ 14: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి పోర్టల్ ప్రారంభమైంది. సోమవారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికగా ఈ భూ భారతి పోర్టల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతరత్న బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భూభారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేస్తున్నామని స్పష్టం చేశారు. 69 లక్షల రైతు కుటుంబాలకు భూభారతి చట్టాన్ని అంకితం చేస్తున్నామన్నారు. తెలంగాణలో జరిగిన పోరాటాలన్ని భూమి చుట్టూ తిరిగాయని ఆయన గుర్తు చేశారు. జల్.. జంగిల్.. జమీన్ నినాదంతోనే కుమురం భీమ్ పోరాడారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణలో భూమి కోసం, విముక్తి కోసం దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ పోరాటం చేశారని ఆయన గుర్తు చేశారు. ధరణి కారణంగా తహశీల్దార్‌పై దాడి కూడా జరిగిందన్నారు. ఇదే ధరణి కారణంగా తెలంగాణలో జంట హత్యలు సైతం జరిగాయని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి భూస్వాముల నుంచి.. మిగులు భూములను సేకరించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన స్పష్టం చేశారు. సేకరించిన మిగులు భూములను పేదలకు పంచింది ఇందిర ప్రభుత్వమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మంచి చట్టాన్ని రద్దు చేసి ధరణి తెచ్చిందని మండిపడ్డారు. అనాలోచితంగా తెచ్చిన ధరణి చట్టం ఎన్నో సమస్యలకు కారణమైందని విమర్శించారు. రెవెన్యూ సిబ్బందిని కేసీఆర్ ఎన్నో రకాలుగా అవమానించారని చెప్పారు. రెవెన్యూ సిబ్బంది అంటే ప్రజలను దోచుకునే వారిగా గతంలో చిత్రీకరించారని.. తద్వారా ఎలుక దూరిందని ఇల్లు తగలబెట్టే వ్యవహారం చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ నిప్పులు చెరిగారు.



2లో

## ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల..



**తెలంగాణ ముచ్చట్లు :** హైదరాబాద్, ఏప్రిల్ 14: తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ జీవో విడుదలైంది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సర్కార్ ఈ జీవోను విడుదల చేసింది. ఈనెల 8న దీనికి సంబంధించిన బిల్లును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు సర్కార్ పంపించగా.. అందుకు గవర్నర్ ఆమోదం తెలిపారు. దీంతో ఇప్పటి వరకు ఒకే విధంగా అమలైన రిజర్వేషన్లు ఇకపై వర్గీకరణ ప్రకారం అందించనున్నారు. ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ భాషల్లో కూడా అధికారులు గెజిట్ విడుదల చేశారు. రాష్ట్రంలో మొత్తం 59 ఉప కులాలను మూడు గ్రూపులకు విభజించారు. గ్రూప్

2లో

## ఎస్సీ, ఎస్టీలను మోసం చేసిన రేవంత్.. కేటీఆర్ ఫైర్



**తెలంగాణ ముచ్చట్లు :** హైదరాబాద్: తెలంగాణలో ఇప్పుడు ఎన్నికలు పెడితే తుఫాన్ వాతావరణంలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని ఇంటికి త్వరగా పంపాలని ప్రజలు కోరుతున్నారని చెప్పారు. కేసీఆర్ మళ్లీ సీఎం కాబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణకు మళ్లీ మంచి రోజులు రానున్నాయని ఉద్ఘాటించారు.

2లో

## రజతోత్సవ మహాసభపై ఉత్కంఠ!



**తెలంగాణ ముచ్చట్లు :** సవ్వాలే లేదు.. సభలు నిర్వహించడంలో ఇప్పటివరకు ఆ పార్టీని కొట్టినవారే లేరు. ఆవిర్భావం నుంచి ఉద్యమం దాకా.. ఉద్యమం నుంచి అధికారం దాకా.. భారీ బహిరంగసభలను సక్సెస్ చేయడంలో కారుపార్టీ ట్రాక్ రికార్డు వేరే లెవల్. అలాంటి పార్టీ ఇప్పుడు అధికారం కోల్పోయాక ఆవిర్భావ సంబరాలకు సిద్ధమవుతోంది. మరి, మరోసారి అక్కడే వేదికను సిద్ధం చేయడం వెనక కారణాలేంటి? ఎందుకు అదే ప్లేసును బీఆర్ఎస్ బాస్ ప్రిఫర్ చేస్తున్నారు? ఇదే ఇప్పుడ తెలంగాణ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. 14ఏళ్ల ఉద్యమం.. పదేళ్ల అధికారం.. ఇప్పుడు ప్రతిపక్షంగా కదనోత్సాహం.. మొత్తంగా గులాబీసేన 25వసంతాలు పూర్తి చేసుకుంటోంది. అధికార పార్టీగా పదేళ్లపాటు పండగలా ఆవిర్భావ వేడుకలు

2లో

## కంచె గచ్చిబౌలి భూములపై స్పందించిన ప్రధాని మోదీ



**తెలంగాణ ముచ్చట్లు :** చోటే భాయ్ ఆప్ నే క్యా కియా? పచ్చని అడవిపైకి బుల్డోజర్లను పంపిస్తారా? ప్రకృతిని విధ్వంసం చేస్తారా? వన్యప్రాణులను ప్రమాదంలో పడేస్తారా అంటూ ఫైర్ అయ్యారు బడే భాయ్ మోదీ. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. అడవులను కూడా అంతం చేస్తోందని మండిపడ్డారువిద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో రేవంత్ సర్కార్ తీరును తప్పుబట్టారు. కోట్లాది రూపాయల స్కామ్ జరిగిందని ఆరోపించారు. తక్షణమే వేలాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరారు. ఇవే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని మోదీ స్పందించారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రధానమంత్రి. హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న పచ్చని అడవిని లేకుండా చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుంటే.. రేవంత్ సర్కార్ మాత్రం అటవీ సంపదను నాశనం చేస్తుందని మండిపడ్డారు నరేంద్ర మోదీ. కాంగ్రెస్ మోసపూరిత హామీలిచ్చి తెలంగాణలో అధికారంలోకి వచ్చిందన్నారు మోదీ. ఆ హామీలను గాలికొదిలేయడమే కాకుండా ప్రకృతిని ధ్వంసం చేస్తూ స్వచ్ఛమైన గాలి లేకుండా చేస్తుందని విమర్శించారు ప్రధాని. మోదీ వ్యాఖ్యలపై స్పందించారు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. తాము అడవిని ధ్వంసం చేయడంలేదన్నారు.

## సామాన్యుడికి పాదరక్షలు తొడిగిన మోదీ..



**తెలంగాణ ముచ్చట్లు :** హిస్సార్: జీవితంలో ప్రతి ఒక్కరికి కొన్ని విలువైన క్షణాలు ఉంటాయి. అయితే ఎంతోకాలంగా ఎదురుచూసిన ఆ విలువైన క్షణాలు కళ్ల ముందుకు వచ్చినప్పుడు కలిగే ఆనందం, భావోద్వేగం మాటలకు అందదు. ఆ తృప్తికి మించిన తృప్తి ఇక జీవితంలో ఉండదనే అనుభూతి కలుగుతుంది. అలాంటి భావోద్వేగ ఘటనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారంనాడు జరిపిన హర్యానా పర్యటనలో చోటుచేసుకుంది. తన కోసం 14 ఏళ్లుగా పాదరక్షలు లేకుండా నడక సాగిస్తున్న రామ్‌పాల్ కశ్యప్ అనే వీరాభిమాని శపథాన్ని నెరవేర్చారు. కొత్త శాండల్స్ (బూట్లు) కశ్యప్ ముందుంచి వాటిని తొడుక్కునేందుకు మోదీ సహకరించారు. తన పట్ల చూపిన

2లో

## బెంగాల్‌లో మళ్లీ హింస.

**తెలంగాణ ముచ్చట్లు :** కోల్‌కతా: వక్ఫ్ వ్యతిరేక ఆందోళనలు పశ్చిమబెంగాల్ లో కొనసాగుతూ హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ముర్షీదాబాద్ తర్వాత తాజాగా బెంగాల్ సౌత్ 24 పరిగణాలలో హింస చెలరేగింది. ఇండియన్ సెక్యులర్ ఫ్రంట్ (ఐఎస్ఎఫ్) మద్దతుదారులు నిషేధాజ్ఞలు ధిక్కరించి పోలీసులతో ఘర్షణకు

2లో



## కారులో ఊపిరాడక ఇద్దరు చిన్నారులు

**తెలంగాణ ముచ్చట్లు :** రంగారెడ్డి, ఏప్రిల్ 14: జిల్లాలోని దామరగిద్దలో విషాదం చోటు చేసుకుంది. కారులో ఊపిరి ఆడక ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడ్డారు. తనయ శ్రీ, అభినయ శ్రీ ఆడుకుంటూ ఇంటి ముందు పార్క్ చేసిన కారులోకి వెళ్లారు. వీరు కారులోకి వెళ్లిన వెంటనే డోర్ లాక్ అవడంతో ఊపిరాడక అల్లాడిపోయారు. ఆ తరువాత కొద్దిసేపటికే ప్రాణాలు కోల్పోయారు చిన్నారులు. తనయ శ్రీ, అభినయ శ్రీ అనే ఇద్దరు చిన్నారులు తల్లిదండ్రులతో కలిసి అమ్మమ్మ ఇంటికి వచ్చారు. పెద్ద వాళ్లంతా ఇంట్లో ఉండగా చిన్నారులు ఆడుకుంటూ బయటకు వచ్చారు. తాము కారులో ఆడుకుంటామని పెద్దవాళ్లకు చెప్పారు చిన్నారులు. ఇందుకు వాళ్లు ఓకే చెప్పారు కూడా. దీంతో ఇంటి ఎదురుగా ఉన్న కారులోకి వెళ్లి ఆటల్లో మునిగిపోయారు. కానీ చిన్నారులు కారులోకి వెళ్లిన వెంటనే కారు డోర్ లాక్ అయ్యింది. కొద్దిసేపు ఆడిన చిన్నారులు కారు మొత్తం లాక్ పడిపోవడంతో ఊపిరి ఆడక అవస్థలు పడ్డారు. కార్ డోర్ తీసేందుకు ప్రయత్నించినప్పటికీ అది రాలేదు. పెద్దవాళ్లను పిలిచేందుకు ఎంత ప్రయత్నించినప్పటికీ వీరి మాటలు బయటకు వినిపించలేదు. దీంతో కాసేపు కారులో ఊపిరి అందక ఇబ్బంది పడిన చిన్నారులు ఆ తరువాత ప్రాణాలు విడిచారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
అనునిత్యం ప్రజల పక్షం
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# వందేళ్ల భూభారతి-భూ భారతిని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

గ్రామాల్లో సమస్యలను పరిష్కరించే ఉద్యోగులను సైతం తొలగించారన్నారు. రెవెన్యూ సిబ్బందిని కాంగ్రెస్ ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తుందని స్పష్టం చేశారు. కొందరి వల్ల మొత్తం రెవెన్యూ శాఖను తాను దోషిగా చూడనని వారికి హామీ ఇచ్చారు. ప్రభుత్వం,అధికారులు వేర్వేరు కాదని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ సిబ్బంది, ప్రభుత్వం కలిసి నడిస్తేనే ఏదైనా సాధ్యమవుతోందని స్పష్టం చేశారు. ప్రతి మనిషికి ఆధార్ వలే.. ప్రతి భూమికి భూధార్ తెస్తామని సీఎం రేవంత్ ప్రకటించారు. ప్రతి భూమికి కచ్చితమైన సరిహద్దులతో రిజిస్ట్రేషన్ చేద్దామని ఆయన పిలుపు నిచ్చారు. ప్రతి భూమికి కొలతలు.. హద్దులు వేసి రైతులకు ఇద్దామని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

తొలుత ప్రయోగాత్మకంగా మూడు మండలాల్లో ఈ పోర్టల్‌ను అమలు చేయనున్నారు. జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ పోర్టల్ అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నాహకాలు చేస్తోంది. అయితే ఈ పోర్టల్‌ను అప్ డేట్ చేసేందుకు ప్రజల నుంచి సూచనలు, సలహాలను స్వీకరిస్తామని ప్రభుత్వం ఇప్పటికే ఓ ప్రకటనలో వెల్లడించిన సంగతి తెలిసిందే.

రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ రైతులకు ప్రయోజనకరంగా లేదన్నారు. దొరలకు, భూస్వాములకు అనుకూలంగా ధరణి పోర్టల్‌ను రూపొందించారని విమర్శించారు.గత ప్రభుత్వం రైతులకు కంటి మీద నిద్రలేకుండా చేసే చట్టం చేసిందని మండిపడ్డారు. ధరణి ఆరాచకాల ఫలితం 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించిందని ఆయన పేర్కొన్నారు.

ఎన్నికల వేళ.. ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రజలకు ఉపయోగపడే పోర్టల్ తీసుకు వచ్చామని చెప్పారు. ప్రజలు ఆమోదించని చట్టం కాబట్టే.. ధరణిని పక్కన పాడేశామన్నారు. కలెక్టర్ దగ్గర ఉన్న అధికారాలను వికేంద్రీకరణ చేశామని.. అలాగే వివిధ రాష్ట్రాల్లోని భూచట్టాలన్నింటినీ అధ్యయనం చేసి.. ఉత్తమమైన చట్టం రూపొందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ కీలక నేత హరీశ్‌రావు వంటి నేతల సూచనలు సైతం తమ ప్రభుత్వం స్వీకరించామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ సలహాదారులు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఎస్సీ, ఎస్టీలను మోసం చేసిన రేవంత్.. కేటీఆర్ ఫైర్

ఇవాళ(సోమవారం) తెలంగాణ భవన్‌లో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్‌కు కేటీఆర్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డిపై ప్రజలు నమ్మకం కోల్పోయారని చెప్పారు. ఆటో వాళ్ల దగ్గర నుంచి అంతరిక్షం వరకు ఎన్నికలొస్తే.. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తామని చెబుతున్నారని అన్నారు. రేవంత్ చెబితే నమ్మరు కాబట్టే.. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పిలిచి కాంగ్రెస్ ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించిందని తెలిపారు. దళితబంధు కింద ఇస్తామన్న రూ. 12లక్షలపై ఖర్గే, రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత వేటుపై స్పీకర్ తీరు సరైనది కాదన్నారు. ఎస్సీ, ఎస్టీల అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీ, ఎస్టీలకు 28శాతం వాటా ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపించారు. అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించారని తెలిపారు. దళితబంధుతో బీఆర్ఎస్‌కు నష్టం జరిగిన మాట వాస్తవమని చెప్పారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని.. కానీ దళితబంధు పథకం దేశానికే ఆదర్శమని తెలిపారు. ఖలేజా ఉన్న నాయకుడు కాబట్టే.. కేసీఆర్ దళితబంధు లాంటి పథకాన్ని తీసుకొచ్చారని గుర్తుచేశారు.

రూ.12లక్షలు కాదు కదా.. రూ.12లు కూడా ఇవ్వరని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పచ్చి దొంగ అని షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. అంబేద్కర్ దళితజాతికి మాత్రమే నాయకుడు కాదు. గాంధీ, నెహ్రూకు ధీటైన నాయకుడు అంబేద్కర్ అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్, బీజేపీ.. కేంద్రంలో ఎవరున్నా.. గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌పై అమిత్ షా కామెంట్స్ దారుణమని చెప్పారు. మతం మతం అంటూ బీజేపీ దేశంలో విద్వేశాలు రెచ్చగొడుతుందని ఆరోపించారు. రైతుకు కరెంటు, రుణమాఫీ లాంటివి ఇస్తే.. మోదీ, బీజేపీకి నచ్చదని అన్నారు. దోపిడీ దారులకు వేల కోట్లు మాఫీ చేయటానికి బీజేపీ వెనుకాడదని ఆరోపించారు. డీ లిమిటేషన్‌తో దక్షిణాది గొంతు కోస్తున్నారని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం!

## టిడబ్ల్యూజేఎఫ్ నేతలు శ్రీనివాస్ రెడ్డి,సయ్యద్ ఖదీర్,దువ్వా సాగర్ ల పిలుపు.

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని టిడబ్ల్యూజేఎఫ్ శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, కూరాకుల గోపి, మాధవ్ చౌదరి, సివిఆర్ శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు.

సోమవారం డాక్టర్ బిఆర్అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలోని జడ్పీ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు..

అనంతరం వారు మాట్లాడుతూ.. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను భారత రాజ్యాంగ పితామహుడిగా పిలుస్తారని, ఏప్రిల్ 14న మహనీయుని జయంతిని దేశవ్యాప్తంగా జరుపుకుంటారని అన్నారు. 1891లో మధ్యప్రదేశ్ లోని మోవ్లో ప్రాంతంలో జన్మించిన డాక్టర్ అంబేద్కర్ ఒక న్యాయవాది, ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్త, భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి. ఆయన భారత రాజ్యాంగాన్ని రూపొందించిన ముసాయిదా కమిటీకి చైర్మన్ గా ఉన్నారని వారు గుర్తు చేశారు.తన జీవితకాలంలో, అంబేద్కర్ దళితుల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు అని వారు ఆయన సేవలను కొనియాడారు. 1932లో పూనా ఒప్పందంపై సంతకం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, ఇది దళితులకు శాసన సభలలో ప్రాతినిధ్యం వహించడానికి వీలు కల్పించిందని అన్నారు. అంబేద్కర్ జయంతిని అనేక భారతీయ రాష్ట్రాల్లో ప్రభుత్వ సెలవుదినంగా పాటిస్తారనీ, ర్యాలీలు, సెమినార్లు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఘనంగా జరుగుతాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ నేతలు జిల్లా నేతలు గరిడేపల్లి వెంకటేశ్వర్లు,ఎస్ కే జానీ పాషా, కెవి, సాగర్,దిశా మూర్తి, అంజాద్, కెమెరామెన్లు అర్షద్, జాకీర్, ఫయాజ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

వక్ఫ్ సవరణ చట్టం ను వెంటనే ఉపసంహరించుకోవాలి టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి. వక్ఫ్ సవరణ చట్టం 2025 ను తక్షణమే ఉపసంహరించుకోవాలని, రాజ్యాంగ విరుద్ధమైన ఈచట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో పెట్టడం అత్యంత దురదృష్టకరం , ఎండోమెంట్,హౌగురు ప్రబంధం కమిటీ, క్రైస్తవ మిషనరీలు, టీటీడీ, కాశీ బోర్డులకు వ్యతిరేకంగా బిల్లు రూపకల్పన జరిగిందని ఇది అశాస్త్రీయం అని






విమర్శించారు. దేశంలో వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఈవిషయంలో పెద్ద తప్పిదం చేసిందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి, ఆమోదింప చేసుకున్న వక్ఫ్ చట్ట సవరణ ముస్లిం సమాజంకు, దేశ రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి తీరని నష్టానికి గురి చేస్తోందని ఆయన దుయ్యబట్టారు. ఇతర మత ధార్మిక బోర్డులలో లేని విధంగా వక్ఫ్ సవరణ చట్టం ప్రకారంహౌవక్ఫ్ బోర్డులో ముస్లిం మేతరులకు స్థానం కల్పించడం చట్టవి రుద్ధమని ఆయన విమర్శించారు. ఇది ఆర్టికల్ 14 , 25 26 29 కు వ్యతిరేకం అని ఆయన స్పష్టం చేశారు.అదేవిధంగా లిమిటేషన్ ఆక్ట్ చేర్చడంను తప్పు పట్టారు. అనంతరం ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు పిలుపునిచ్చిన ప్రకారం ఈ అంశంపై ప్రణాళికబద్ధంగా వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు.

# ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల..

ఏలో 15 ఉపకులాలకు ఒక శాతం రిజర్వేషన్లు కేటాయించారు. గ్రూప్ బీలో 18 ఉప కులాలకు 9 శాతం, గ్రూప్ సీలో 26 ఉప కులాలకు ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించారు. ఎస్సీ వర్గీకరణ అమలు అయిన నేపథ్యంలో ఇకపై ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీలను ఈ గ్రూపుల ప్రాధాన్యత ఆధారంగా భర్తీ చేయనున్నారు. ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఈరోజు నుంచి ఎస్సీ వర్గీకరణ అమలులోకి వస్తుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ జీవోను సీఎంకు అందజేశామన్నారు. ఎస్సీ వర్గీకరణను ఏ పార్టీ ముందుకు తీసుకువెళ్లలేదన్నారు. అసెంబ్లీలో చర్చకే పరిమితం అయ్యాయని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసిందని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన రెండు గంటల్లోనే తాము కీలక అడుగు ముందుకేశామన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసే వరకు ఉద్యోగ నోటిఫికేషన్ వేయమని చెప్పామన్నారు. చెప్పినట్లే ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వలేదని తెలిపారు. రేపు కేబినెట్ సబ్ కమిటీ సమావేశమై ఉద్యోగ భర్తీపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. షమీమ్ అక్తర్ ఇచ్చిన నివేదిక మేరకే రిజర్వేషన్ కల్పిస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు రాష్ట్ర గవర్నర్ ఆమోదం తెలిపారన్నారు. సుప్రీంకోర్ట్ తీర్పు తర్వాత ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ అని చెప్పుకొచ్చారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం జీవో నంబర్ 9ని విడుదల చేశామన్నారు. ఈ క్షణం నుంచే వర్గీకరణ అమలు అవుతుందన్నారు. రూల్స్ కోసం జీవో నంబర్ 10ని విడుదల చేశామన్నారు. రాబోయే జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీ రిజర్వేషన్ పెంచుతామన్నారు. ఈరోజు నుంచి పెద్ద సంఖ్యలో ఖాళీలు భర్తీ చేయబోతున్నామని.. వాటన్నింటికి వర్గీకరణ వర్తిస్తుందని వెల్లడించారు. జీవో నంబర్ 29 ప్రకారం రోస్టర్ పాయింట్స్ కేటాయింపు ఉంటుందని.. ఈ చారిత్రాత్మక ఘట్టంలో పాల్గొనడం చాలా సంతోషమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# రజతోత్సవ మహాసభపై ఉత్కంఠ!

చేసుకున్న కారు పార్టీ.. ఇప్పుడు విపక్షంగా రజోత్సవ వేడుకలకు సిద్ధమవుతోంది. ఉద్యమకాలం నుంచి సెంటిమెంటల్‌గా కలిసొచ్చిన వరంగల్, కరీంనగర్ జిల్లాలనే.. ఈ వేడుకలకు వేదికగా ఎంచుకున్న గులాబీపార్టీ.. అక్కడి నుంచే మరో అధ్యాయానికి శ్రీకారం చుట్టాలని నిర్ణయించుకుంది. ఉమ్మడి జిల్లాల మధ్య పొలిమేరల్లోనే మహాసభ నిర్వహణకు జోరుగా ఏర్పాట్లు చేస్తోంది. దీంతో ఈసారి బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు%ొ% రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఉద్యమ పార్టీగా, అధికారపక్షంగా ఇంతకు ముందు ఒకెత్తు.. ఇప్పుడు ప్రతిపక్షంగా మరో ఎత్తు. అందులోనూ 25ఏళ్ల రజతోత్సవ పండగ. అందుకే, మహాసభ నిర్వహణ ద్వారా.. తెలంగాణ నలుమూలల నుంచి కార్యకర్తలను, ప్రజలను రప్పించాలని చూస్తోంది గులాబీ సేన. అధికారంలో ఉండి ఉంటే ఆ రేంజ్ వేరేలా ఉండేది. కానీ ఇప్పుడు ప్రతిపక్షంగా.. ఎన్నో అడ్డంకులను అధిగమించి అనుకున్న స్థాయిలో మహాసభను విజయవంతం చేయడం పెద్ద టాస్క్ అనే చెప్పాలి. అందుకే, బీఆర్ఎస్ సభ ఇప్పుడు అటు రాజకీయవర్గాల్లోనూ, ప్రజల్లోనూ హాట్‌టాపిక్‌గా మారింది. ఇప్పటికే అన్ని జిల్లాలోనూ సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్న గులాబీ హైకమాండ్%ొ% అధికారం ఉన్నా, లేకున్నా.. బహిరంగసభల నిర్వహణలో మనల్ని కొట్టేటోడు లేరన్నట్టుగా మనోధైర్యాన్ని పార్టీ శ్రేణుల్లో నింపే ప్రయత్నం చేస్తోంది.

# బెంగాల్‌లో మళ్లీ హింస.

దిగారు. పలు వాహనాలకు నిప్పుపెట్టారు. దీంతో పోలీసులు లాఠీచార్జి జరిపారు. భంగర్ ఏరియాలో సోమవారంనాడు జరిగిన ఈ ఘర్షణల్లో పలువురు గాయపడ్డారు. సెంట్రల్ కోల్‌కతాలోని రామ్‌లీలా మైదానం వైపు ఐఎస్ఎఫ్ మద్దతుదారులు పెద్దఎత్తున వెళ్తుండటంతో పోలీసు వారిని అడ్డుకున్నారు. రామ్‌లీల మైదాన్‌లో ఐఎస్ఎఫ్ నేత, భంగర్ ఎమ్మెల్యే నౌషధ్ సిద్ధిఖి చేపట్టిన వ్యక్ఫ్ వ్యతిరేక ర్యాలీకి వెళ్లేందుకు కార్యకర్తలు వెళ్తుండగా వీరిని బసంత్ హైవేపై పోలీసులు నిలువరించారు. ఆందోళనకారులు పోలీసు బారికేడ్లపై విరుచుకుపడటంతో ఇరువైపులా ఘర్షణ చోటుచేసుకుంది. ఆందోళనకారులు పోలీసులు వాహనాలకు నిప్పుపెట్టారని, కొందరు పోలీసులు గాయపడ్డారని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. కాగా, ముందస్తు అనుమతి లేకుండా రామ్‌లీలా గ్రౌండ్‌లో ర్యాలీ నిర్వహించడంతో పోలీసులు లాఠీచార్జి జరిపారని, ఇందుకు నిరసనగా ఐఎస్ఎఫ్ కార్యకర్తలు హైవేపై బైఠాయింపు నిరసనకు దిగారని, పోలీసు బలగాలకు అక్కడకు చేరుకుని వారిని చెదరగొట్టడంతో పరిస్థితి సద్దుమణిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. గత శుక్రవారంనాడు ముర్షీదాబాద్‌లో వక్ఫ్ వ్యతిరేక ఆందోళనలు హింసకు దారితీయడంతో ముగ్గురు మృతి చెందారు.

# సామాన్యుడికి పాదరక్షలు తొడిగిన మోదీ..

అభిమానానికి కశ్యప్ చలించిపోయారు. మోదీ సైతం ఆయన భుజం తడుతూ ఆత్మీయ సంభాషణ జరిపారు. హర్యానాలోని కైతాల్ నివాసి అయిన కశ్యప్ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దగల నాయకుడు మోదీ అని బలంగా నమ్మేవారు. అదే నమ్మకంతో మోదీ భారతదేశ ప్రధాని అయ్యేంతవరకూ, ఆయనను స్వయంగా తాను కలుసుకునేంత వరకూ కాళ్లకు చెప్పులు వేసుకోనని ప్రతిజ్ఞ చేశారు. 2009లో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. అప్పట్నించి ఎన్ని కాలాలు మారినా, ఎండొచ్చినా, వానొచ్చినా, ఎముకలు కొరికే చలిలోనైనా, వరదులు వచ్చినా పాదరక్షలు లేకుండానే తిరిగేవారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

# తాటికాయల గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

- భారీ ర్యాలీ నిర్వహించిన దళిత సంఘాల నాయకులు
- జై భీమ్ నినాదాలతో మార్మోగిన గ్రామం
- డీజే నృత్యాలతో ఉల్లాసభరితంగా సాగిన ర్యాలీ
- పెద్ద ఎత్తున పాల్గొన్న అంబేద్కర్ వాదులు,అభిమానులు



**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**
ధర్మసాగర్ మండలంలోని తాటికాయల గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు. సదా జ్యోతి యూత్ అసోసియేషన్, మాదిగ కుల సంఘం ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి. గ్రామంలోని బస్టాండ్ వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి, క్షీరాభిషేకం నిర్వహించి, గౌరవవందనాలు అర్పించారు. అనంతరం కేకు కట్ చేసి ఆనందం పంచుకున్నారు.



ఈ సందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించగా, “జైభీమ్”, “భారత రాజ్యాంగం వర్ధిల్లాలి” వంటి నినాదాలతో గ్రామం మార్మోగిపోయింది.కార్యక్రమానికి మాదిగ కుల సంఘం అధ్యక్షులు బొల్లెపాక నగేష్, సదా జ్యోతి యూత్ అధ్యక్షులు ఎర్ర రవి నాయకత్వం వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన దళిత సంఘం సీనియర్ నాయకుడు, మాజీ ఉప సర్పంచ్ బొల్లెపాక కుమార్ మాట్లాడుతూ %-% అంబేద్కర్ ఒక మహాత్ముడే కాదు, సమానత్వానికి మార్గదర్శకుడని, ఆయన రచించిన రాజ్యాంగం ప్రతి పేదవాడికి, ప్రతి పక్షవాదికి, ప్రతి సామాన్యుడికీ రక్షణగా నిలుస్తోందన్నారు. అంబేద్కర్ జీవితం అనేది కేవలం చదువు, ఉద్యోగం కోసం మాత్రమే గాక, న్యాయం, స్వాభిమానం కోసం జరిగిన పోరాటమని వివరించారు.

“నేడు మనలో చాలామంది ప్రభుత్వ ఉద్యోగాల్లో, రాజకీయాల్లో, విద్యా వ్యవస్థల్లో ఉన్నామంటే అది అంబేద్కర్ కలల ఫలితమే. ఆయన లేకపోతే మన ఉనికే ఉండేదా అనే ప్రశ్నను ప్రతిసారీ మనం మనసులో వేయుకోవాలి” అని స్పష్టం చేశారు. కుల వివక్ష, అన్యాయాలపై పోరాటం ఇంకా పూర్తవల్సి ఉందని, యువత అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని, సంఘాన్ని మార్పు దిశగా నడిపించాల్సిన అవసరం ఎంతో ఉందని పిలుపునిచ్చారు.

ఈ వేడుకల్లో ఎర్ర అశోక్, బొల్లెపాక రాజేష్, పట్ల మహేష్, బొల్లెపాక సంపత్, పట్ల ప్రవీణ్, ఎర్ర వెంకటస్వామి, పట్ల శ్రీనివాస్, పట్ల రాజమౌళి, ఎర్ర యాదగిరి, నల్ల రమేష్, ఎడ్ల యాదగిరి, యాకుబ్, సురేష్, శ్రీకాంత్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకోని యువత ముందుకు సాగాలి

- యువత సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ప్రజలకు సహకరించాలి
- రక్తదాన శిబిరం ప్రారంభోత్సవంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్




**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:**
యువత భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా ఉండడానికి కీలక పాత్ర పోషించిన వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు తాగాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. పెద్దమందడి ఏప్రిల్ 14 డా” బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా.. సోమవారం పెద్దమందడి మండల కేంద్రంలో రైజింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వారు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. రైసింగ్ హాండ్స్ సొసైటీ వారు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని, చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం కొరకు,ప్రజల హక్కుల కొరకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతో కృషి చేసారని కొనియాడారు. ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, సంఘ సంస్కర్త అని , అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పిఅని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చేసిన మహానీయుడని కొనియాడారు. రాజ్యాంగంలో పొందుపరచబడిన సమానత్వం స్వేచ్ఛ మరియు సోదర భావం యొక్క విలువలను నిలబెట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా నేటి యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా ఏర్పాటు చేసిన రైజింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ వారిని గ్రామస్తులను, యువతను, ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో పెద్దమందడి ఎస్సై, శివకుమార్,పెద్దమందడి మండల నాయకులు, యువకులు, పెద్దలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘ అన్నదానాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్

## అన్నం అనాధాశ్రమంలో అనాధలకు ఏర్పాటు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ ఆధ్వర్యంలో నగరంలోని అన్నం అనాధాశ్రమంలో సోమవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ప్రారంభించారు. ఆశ్రమంలో ఉన్న అనాధలకు వడ్డించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. వివిధ ప్రాంతాల్లో ఉన్న అనాధలను చేరదీసి.. సాకుతున్న అన్నం ఫౌండేషన్ నిర్వాహకులు అన్నం శ్రీనివాసరావును అభినందించారు. ఎంపీ దృష్టికి తీసుకెళ్లి.. ప్రభుత్వపరంగా సహకారం అందేలా చూస్తానని అభయమిచ్చారు.

ఈ కార్యక్రమంలో.. నాయకులు పాపా నాయక్, కాంపాటి వెంకన్న, అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కౌలు రైతులకు దిక్కెవరు?

## చుక్కలనంటుతున్న కౌలు ధరలు
## ఏటేటా పెరుగుతున్న పెట్టుబడులు





**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**
వారంతా భూమి పుత్రులు. ఎలాంటి భూమి లేని కారణంగా మట్టిని నమ్ముకొని భూములను కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నారు. వారికి తెలిసిన పని ఒక్కటే. అదే వ్యవసాయం. వారికున్న కొద్దో గొప్పో భూమితోపాటు మరికొంత భూమిని కౌలు తీసుకొని సాగు చేస్తున్నారు ప్రకృతి కరుణించి, గిట్టుబాటు ధర బాగుంటే నాలుగు రాళ్లు సంపాదించుకుంటారు. కానీ పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలు దెబ్బతీస్తున్నాయి.

వేంసూరు మండల పరిధిలో గత మూడు రోజులుగా ప్రకృతి లో జరుగుతున్న మార్పుల నేపథ్యంలో వీచిన భారీ ఈదురు గాలులకు, తేలికపాటి వర్షానికి మండలంలో ఉద్యాన వన పంటలైన మొక్కజొన్న, మామిడి, అరటి, డ్రాగన్ ఫ్రూట్ తోటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. మామిడి కాయలు రాలి చెట్లు విరిగిన దుస్థితి దాపురించింది. మొక్కజొన్న ఒరిగి నేల మీద పడిపోయిన స్థితి ఉంది.

మండల పరిధిలోని అమ్మపాలెం గ్రామ శివారులో ఐదు ఎకరాల విస్తీర్ణంలో సాగులో ఉన్న అరటి, డ్రాగన్ ఫ్రూట్ తోటలు కుప్పకూలిపోయి అరటి గెలలు పడిపోయాయి సాగుకు వీలు లేకుండా ధ్వంసం అయ్యాయి. అరటి, డ్రాగన్ ఫ్రూట్ సాగు చేస్తున్న కౌలు రైతు ఒగ్గు సత్యనారాయణరెడ్డి మీడియా ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ సుమారుగా ఆరు లక్షలు వరకు వెచ్చించామని ప్రభుత్వం ప్రకృతి వైపరీత్య చట్టం కింద తనను ఆదుకోవాలని, ఉద్యానవన అధికారులు పరిశీలించాలని కోరారు.

వేంసూరు రైతువేదిక వద్ద మండల వ్యవసాయాధికారి పచ్చల రాంమోహన్ కు సోమవారం వినతిపత్రాన్ని అందజేయగా ఉద్యానవన శాఖ అధికారికి తెలియపరుస్తామని హామీ ఇచ్చారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
అనగారిన వర్గాల ప్రజల బానిస సంకెళ్ళను తెంచి, దేశ ప్రజలకు,స్వేచ్ఛ, సమానత్వం, సౌభాతృత్వం, మనుషులందరూ సమానులే అని, సమాన హక్కులు కల్పించిన మహనీయుడు, ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత, భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు దరిపల్లి అనంత రాములు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ కుమార్ తోపాటు, మహాత్మా గాంధీ యూనివర్సిటీ అసోసియేషన్ ఫైనల్ సెక్రటరీ శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, రెయిన్బో సంస్థ హైదరాబాద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లెల మాధవరావు, వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్, భువనగిరి చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ పాల్గొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక
మంగళవారం 15-04- 2024


# చలివేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ

## నిర్వాహకులను అభినందించిన ఎస్పీ




**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**
పెద్దమందడి మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా... రైసింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వారు ఏర్పాటు చేయుచున్న చలివేంద్రాన్ని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఎండ తీవ్రత లో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు సహకరించాలన్నారు. చలివేంద్ర ని ఏర్పాటుచేసిన రైసింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వారిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి ఎస్ఐ శివకుమార్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, కురుమూర్తి, విష్ణు, ముప్పూరి సురేష్, గట్టు రాజశేఖర్, టైలర్ రవి, వినయ్, వాకిటి నరేష్, హనుమంతు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# నాణ్యమైన దంత సంరక్షణ సేవలు ప్రజలకు అందించాలి - మాజీ ఎంపీ నామ

### లక్ష్మీ డెంటల్ కేర్ హాస్పిటల్ ప్రారంభించిన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మానవతా దృక్పథానికి చిరునామా గా నిలిచే ఘటన ఇది. దశాబ్దకాలం క్రితం స్వర్గీయ చిత్తారి శ్రీ హరి అమ్మాయి అఖిల భవిష్యత్తు కోసం మాజీ ఎంపీ నామ చేసిన సహాయం నేడు ఒక గొప్ప విజయానికీ మార్గం వేసింది. అప్పట్లో ఆ అమ్మాయిని డాక్టర్ చదివించాలన్న వారి నాన్న శ్రీహరి కోరిక, ఆయన కాలం చేసిన తర్వాత ఆయన కలను నెరవేర్చేందుకు ఆ అమ్మాయి చదువు ఖర్చులను నామ భరించారు. ఆమె బిడిఎస్ పూర్తిచేసే వరకు అండగా నిలిచారు. ఈ రోజు ఆమె ఒక డెంటల్ డాక్టర్‌గా, తన సొంతంగా తన భర్త డాక్టర్ రవి శంకర్ తో కలిసి ఖమ్మం కార్పొరేషన్ ఆదిత్య థియేటర్ రోడ్ లో లక్ష్మీ డెంటల్ కేర్ దంత వైద్యశాల స్థాపించగా, ఆ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం తో కలసి సోమవారం నాడు హాస్పిటల్ ప్రారంభోత్సవం చేశారు. హాస్పిటల్ నిర్వాహకులు నాణ్యమైన దంత సంరక్షణ సేవలు ప్రజలకు అందించాలని నామ సూచించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా గౌరవ అతిథి గోసుల వీరాస్వామి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కర్నాటి క్రిష్ణ, కార్పొరేటర్లు దాదే అమృత, పల్లా రోజ్ లీనా, ఎస్.కె మక్బుల్ హాజరైనారు. డాక్టర్ అఖిల మాతృమూర్తి ఇందుమతి తన భర్త ఆశయాలకు అనుగుణంగా వారి అమ్మాయి చదువుకు సహకరించిన మాజీ ఎంపీ నామ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటన యువతకు స్ఫూర్తిదాయకం. నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ స్థాపించిన నాటి నుండి ఎంతో మంది నిరుపేద పిల్లలకు నామ సహాయం ఒక దిక్సూచి. విద్య ద్వారా మార్పు సాధ్యమవుతుందన్న నామ నమ్మకానికి ఇది ఒక ప్రత్యక్ష ఉదాహరణ. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, బెల్లం వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ వరప్రసాద్, మోరంపూడి ప్రసాదరావు, మొండితోక జయకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, బాణాల వెంకటేశ్వర్లు, వీరాస్వామి, మాధవి, అప్పారావు, పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు





# అంబేద్కర్ అందరివాడు ఆయన ఆశయాల సాధనే ప్రతి ఒక్కరి లక్ష్యం

## -ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
భారతరత్న, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.
అంబేద్కర్ జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో సోమవారం అధికారికంగా ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొని మాట్లాడారు.ముందుగా వనపర్తి అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన నివాళులు అర్పించారు.అనంతరం దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే నేడు దిశా, దశ నిర్దేశమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చేస్తూ నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి జీవో జారీ చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.దళితుల అభ్యున్నతి కోసం ముందు నుంచి కాంగ్రెస్ ప్రభుత్వమే పాటుపడి ఉందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరు దీవించాలని ఎమ్మెల్యే కోరారు.కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెల్టూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**
పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం యువకులు ఇర్కిచెట్టు మధు ఆధ్వర్యంలో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ అంబేద్కర్ సమాజ మార్పు కోసం, పేదరిక నిర్మూలన కోసం, బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారం కోసం, ప్రపంచవ్యాప్తంగా పోరాటం చేశారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అంటరానితనం ,కుల వివక్షకు వ్యతిరేకంగా సమానత్వం, వెట్టి చాకిరి విముక్తి కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ అని అన్నారు. యువత అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన ఆశయాలను కొనసాగిస్తూ.. ముందుకు సాగాలని యువకులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మల్లికార్జున్, సీనియర్ నాయకులు డిఎస్ మహేష్, పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి, మధు, శ్రీను, శ్యామ్, అంజి, డీలర్ విజయ్ కుమార్, వడ్డె శేఖర్, దయ్యాల శేఖర్, పట్నం సత్యన్న, మురార్జీ, ఏఎన్ఎం తారా దేవి, గుండెల ఆంజనేయులు, నాగభూషణ్, వెంకటేష్, లింగమూర్తి, దయ్యాల రవికుమార్, కుమ్మరి కొండన్న, ఇర్కిచెట్టు ఆంజనేయులు, బండి చంద్రన్న, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు నామ, సండ్ర, కందాళ నివాళులు

- అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం
- అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ పదేళ్ల పాలన అందించారు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని బీ.ఆర్.యస్ పార్టీ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. భారత రాజ్యంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం నాడు ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయం లో అలానే జడ్పీ సెంటర్ నందు మరియు నాయుడు పేట లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, కొండబాల కోటేశ్వరరావులతో కలిసి నామ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందన్నారు. కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కొత్తగా నిర్మించిన సచివాలయానికి బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం తో పాటుగా 125 అడుగులతో ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని హైదరాబాద్ లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాలను బిఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్ల పాలనలో కేసీఆర్ నిజం చేసి చూపించారని అంబేద్కర్ స్ఫూర్తి తో రైతులకు రైతుబంధు సహా దళిత, బీసీ, ఎస్టీ మైనారిటీ వర్గాలకు పలు పథకాలను అందించడం



జరిగిందని తెలిపారు. 75 ఏండ్ల స్వతంత్ర భారత దేశంలో మొట్టమొదటిసారిగా దళితబంధు వంటి పలు విప్లవాత్మక పథకాలను అమలులోకి తెచ్చి దళిత వర్గాలను ప్రగతిపథంలో నడిపించేందుకు చేసిన కృషి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు దేశంలో మరెక్కడాలేని విధంగా అత్యధిక సంఖ్యలో తెలంగాణ రాష్ట్రంలో గురుకుల విద్యాసంస్థలను ఏర్పాటు చేశారని బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో దళిత బహుజన బిడ్డలకు ఉచిత విద్యను అందించి వారిని విద్యాధికులను చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విద్యా ఉపాధి రంగంలో ముందంజలో ఉండేటట్లు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని కేసీఆర్ ఆదేశాల మేరకు 17వ లోక్ సభలో మాట్లాడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ముదిగొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ వర ప్రసాద్, సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ, బిచ్చాల తిరుమలరావు, తాళ్లూరి జీవన్, ముత్యాల వెంకటప్పారావు, తోట రామారావు, మోరంపూడి ప్రసాద్ రావు, బంక మల్లయ్య, కోటి అనంత రాములు, మొరం పాపారావు, మొండితోక జయకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, జర్పుల లక్ష్మణ్ నాయక్, మద్దెల విజయ్, ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, కోడిరెక్క ఉమాశంకర్, బురాన్, నెమలికొండ వంశీ , నాయకులు మేకల ఉదయ్, పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, కృష్ణ రావు, జమీల్, షారుక్, పేరం వెంకటేశ్వర్లు, ఎస్.కే పాషా, అక్కినేపల్లి వెంకన్న, మట్ట వెంకటేశ్వరరావు, శీలం రవికుమార్, నారపాటి రమేష్, వెంపటి ఉపేందర్, గడ్డి కొప్పుల నాగరాజు, చుంచు నారాయణ, బానోత్ వీరన్న మరియు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# ప్రకృతి రక్షణలో వనజీవి రామయ్య పాత్ర చిరస్మరణీయం - మాజీ ఎంపీ నామ

## వనజీవి రామయ్య కుటుంబానికి నామ పరామర్శ





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
పర్యావరణ పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన పద్మశ్రీ వనజీవి రామయ్య గత శనివారం పరమపదించిన విషయం విధితమే. ఈ సందర్భంగా సోమవారం నాడు బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వనజీవి స్వగ్రామం ఖమ్మం రూరల్ మండలం, రెడ్డిపల్లి గ్రామానికి వెళ్లి వారి భార్య జానమ్మ, కుటుంబ సభ్యులను నామ పరామర్శించి ధైర్యం గా ఉండాలని ఓదార్చారు. రామయ్య గారి సేవలు అపూర్వమైనవని, ప్రకృతి రక్షణలో ఆయన పాత్ర చిరస్మరణీయమని నామ పేర్కొన్నారు. వనజీవి ఆశయాలను కొనసాగించేలా ప్రభుత్వం, సమాజం కలిసి ముందడుగు వేయాలని ఆయన ఆకాంక్షించారు. రామయ్య జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. నామ వెంట స్థానిక నాయకులు, సన్నిహితులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వనజీవి రామయ్య సేవలు స్మరించుకున్నారు.

పలు కుటుంబాలకు నామ, సండ్ర పరామర్శ

ఖమ్మం కార్పొరేషన్ శ్రీరామ్ హిల్స్ వాస్తవ్యులు సాయి వీడియోస్ అధినేత పాటిబండ్ల ప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడినారు. ఇట్టి విషయం తెలిసిన నామ వారి స్వగృహానికి వెళ్లి ప్రసాద్ ను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రసాద్ ను పరామర్శించిన వారిలో శ్రీరామ్ హిల్స్ ప్రెసిడెంట్ మనోహర్, కార్యదర్శి రాజేష్, సుజాత రెడ్డి, నంజాల పుల్లయ్య, అప్పారావు, అడపా రామనరసయ్య, వెంకటేశ్వర రావు, తూము ప్రసాద్ ఉన్నారు. ఆ తర్వాత ఇటీవల మృతి చెందిన ఖమ్మం జిల్లా సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు ఖమ్మం కార్పొరేషన్ శ్రీనివాస్ నగర్ వాస్తవ్యులు యర్రా శ్రీకాంత్ స్వగృహానికి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ చిత్ర పటానికి పూలు వేసి నామ నివాళ్ళు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీకాంత్ మంచి మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సంతాపం సానుభూతి తెలిపారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం, పొన్నేకల్ గ్రామం లో గొడవర్తి గౌరమ్మ పెద్ద కర్మ కు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, నామ సోదరుడు నామ కృష్ణయ్య తో కలిసి హాజరై గౌరమ్మ చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.

ఈ సందర్భంగా భర్త గొడవర్తి రామారావు, కుమారులు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు ల తో పాటుగా కుటుంబ సభ్యులను పరామర్శించి గౌరమ్మ మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గొడవర్తి రామారావును ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో తాళ్లూరి జీవన్ కుమార్, ఖమ్మం రూరల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ యండవల్లి వరప్రసాద్, నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, మొండితోక జైకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, వేముల వీరయ్య, ఇంటూరి శేఖర్, మల్లీడి వెంకన్న, కొండబాల వెంకన్న, బాణాల వెంకటేశ్వర్లు, బాలకృష్ణ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు తాళ్లూరు శ్రీనివాస్ చౌదరి, యర్రా రమేష్, రంజిత్, వజనపల్లి శ్రీనివాస్, పద్మనాభల వెంకన్న, కొడగంటి ఆంజనేయులు, కోలేటి నవీన్, సీతయ్య, సొసైటీ ఛైర్మన్ జర్పు ల లక్ష్మణ్, శీలం రవి, మేకల ఉదయ్, అకినేపల్లి వెంకన్న, సీతయ్య, పల్లెగూడెం పార్టీ గ్రామ అధ్యక్షుడు జడపుల వెంకటేష్, ఉపాధ్యక్షుడు దండగల యల్లయ్య, రెడ్డిపల్లి గ్రామ నాయకులు పల్లపు లక్ష్మయ్య, ఆలకుంట వెంకటేష్, పల్లపు రాము, పల్లపు య, ఎత్తరి రమణయ్య, వల్లపు రాము, దుంప బాబు,చెరుకుపల్లి నవీన్, నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల మనోభావాలను దెబ్బతీసేలా అసత్య ఆరోపణలు చేయడం సరికాదు -వైరా ఏసీపీ రహెమాన్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**జటపీట రవి అనే వ్యక్తి వద్ద ట్రాలీ డ్రైవర్ గా పని చేస్తున్న మల్లుపల్లి గ్రామానికి చెందిన వివాహితుడైన ఓరుసు నరసింహారావు 30 సం,, అనే వ్యక్తి ఓ మైనర్ బాలికను మాయ మాటలతో ఏప్రియల్ 8 న కిడ్నాప్ చేశారని బాలిక తల్లిదండ్రులు ఏప్రియల్ 10న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొణిజర్ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని వైరా ఏసీపీ రహెమన్ తెలిపారు. అప్పటికే సెలవు పై వెళ్లిన కొణిజర్ల ఎస్సై ఈరోజు తిరిగి విధులకు హాజరైయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈరోజు బాలిక తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ కు వచ్చి బాలిక కిడ్నాప్ కేసులో రామనరసయ్య నగర్ కు చెందిన జటపీట రవి ప్రోద్బలంతోనే తన మోటార్ సైకిల్ ఇచ్చి కిడ్నాప్ కు సహకారించారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కొణిజర్ల ఎస్సై జటపీట రవి కి ఫోన్ చేసి మైనర్ బాలిక కిడ్నాప్ కేసు విచారణలో భాగంగా పోలీస్ స్టేషన్ కు రావాలని సూచించారు. కిడ్నాప్ కేసుతో నాకు సంబంధం లేదని జటపీట రవి ఫోన్ కాల్ కాట్ చేశాడని తెలిపారు. ఓ మైనర్ బాలిక కిడ్నాప్ కేసు విచారణలో భాగంగా పోలీస్ స్టేషన్ రావాలని సూచించిన కొణిజర్ల ఎస్సై పై వేధిస్తున్నారంటూ.. అసత్య ఆరోపణలు చేస్తూ.... పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సోషల్ మీడియా వేదికగా వీడియో పోస్ట్ చేసి పోలీసుల మనోభావాలను దెబ్బతీసే విధంగా చేయడం సరికాదని అన్నారు. కిడ్నాప్ కేసును త్వరలోనే చేధించడం జరుగుతుందని, ఈ కేసులో ప్రత్యేక్షంగా, పరోక్షంగా సహకారించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# భూభారతి చట్టంతో నా జన్మధన్యం

## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
తెలంగాణ రాష్ట్ర ప్రజల భూములకు పూర్తి భద్రత, భరోసా కల్పించే భూభారతి చట్టాన్ని ప్రజలకు అందించడంతో తన జన్మధన్యమైందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

గత ప్రభుత్వ దొరల హయాంలో నాలుగు గోడల మధ్య నలుగురు కలసి రూపొందించిన 2020 రెవెన్యూ చట్టం– ధరణితో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోయిందని, రెవెన్యూ వ్యవస్థ కూడా తెల్లవారు ఝూమున దొరగారి మదిలో మెదిలిన ఆలోచనలకు అనుగుణంగా పరిగెత్తలేకపోయారు. అందరి గుండెల్లో రైళ్లు పరిగెత్తించే ఈ చట్టాన్ని స్వార్ధప్రయోజనాలకోసం ఉ పయోగించుకోవడానికి గ్రామపరిపాలనాధికారుల వ్యవస్దను కూడా నాడు రద్దు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇతర సహచర మంత్రులు ఎంతో కృషి చేసి రూపొందించిన ఈ చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశపెడితే బి ఆర్ ఎస్ సభ్యులు ఏ విధంగా అపహాస్యం చేశారో, అడ్డుకోవడానికి ప్రయత్నించారో గమనించాలి. అయినా ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నేటితో నిలబెట్టుకున్నాం 2020 రెవెన్యూ చట్టం మూడేళ్లలో మురిగిపోగా, నేటి 2025 భూభారతి చట్టం వందేళ్లు వర్ధిల్లుతుంది.

ఈ చట్టాన్ని సమర్ధవంతంగా ప్రజలకు అందించేందుకు గాను 4 జిల్లాల్లోని 4 మండలాలను పైలట్ ప్రాజెక్ట్ కింద
ఎంపిక చేశాం. ఖమ్మం, మెహబూబ్‌నగర్, ములుగు, కామారెడ్డి జిల్లాలను ఎంపికచేశాం. అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు స్వీకరించి 15 రోజుల్లో పరిష్కరిస్తారు. ఈనెల 17 నుంచి కలెక్టర్లు రాష్ట్రంలో అన్ని మండలాల్లో ఈ చట్టంపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తారు.
రాష్ట్రంలో అన్నివర్గాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకొని , భేషిజాలకు పోకుండా అవసరమైన మార్పులు చేసి జూన్
2 తేదీనాటికి సమగ్ర చట్టాన్ని ఉపయోగంలోకి తీసుకువస్తాం
మే మొదటివారంలో రాష్ట్రంలో మిగిలిన 29 జిల్లాలలో ఒక్కో మండలాన్ని ప్రయోగాత్మకంగా ఎంపిక చేసి సమస్యలను స్వీకరించి భూభారతి చట్టాన్నిపటిష్టపరుస్తాం. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను సవరిస్తాం. దీనికోసం ఎమ్మార్వో స్దాయిలో అధికారుల బృందం పనిచేస్తుంది
చట్టాన్ని ప్రజల కోసం ఇందిరమ్మ ప్రభుత్వం రూపొందించినా దీనిని సమగ్రంగా ప్రజలకు అందించాల్సిన బాధ్యత అధికారులదే. పేద , దళిత, గిరిజనుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వారికి ఎటువంటి అడ్డంకులు లేకుండా భూభారతిని అమలు చేయాలని అధికారులను కోరుతున్నాను.

# భూ భారతి ప్రారంభోత్సవ సభలో జిల్లా అధికారులు




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే భూ భారతిని తీసుకు వచ్చామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం శిల్పకళా వేదికలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి “భూ భారతి” ప్రారంభోత్సవ చేశారు.
ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో పోరాటాలన్నీ భూమితోనే ముడిపడి ఉన్నాయని, కొమురం భీమ్ జల్ జమీన్ జంగిల్ పోరాటం, సాయుధ రైతాంగ పోరాటం, కమ్యూనిస్టు సోదరుల పోరాటాలన్నీ భూమి కోసమే జరిగాయని ఆయన తెలిపారు.
గత పాలకులు రెవెన్యూ చట్టాలను మార్చి తెచ్చిన ధరణి ప్రజల పాలిట భూతంగా మారిందని అన్నారు. ధరణి చట్టం ద్వారా నష్టం జరిగిన రైతులు తహసీల్దార్ పైనే పెట్రోల్ పోసి తగలబెట్టే పరిస్థితి తీసుకొచ్చారని అన్నారు.
రెవెన్యూ అధికారులను దోపిడీదారులుగా చిత్రీకరించి లబ్ధి పొందాలని ఆనాటి పాలకులు ఆలోచన చేశారని, చట్టాలను చట్టాలుగా మార్చుకుని వేలాది ఎకరాలు కొల్లగొట్టిన మాట వాస్తవం కాదా? అందుకే పేదలకు మేలు చేసేందుకు నూతన ఆర్వోఆర్ చట్టాన్ని తీసుకొచ్చామన్నారు.
భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే భూ భారతిని ప్రారంభించుకున్నామని, ముందుగా పైలట్ ప్రాజెక్టుగా నాలుగు మండలాల్లో చేపడుతున్నామని,
వివాద రహిత భూ విధానాలను తీసుకు రావాలని మా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలిపారు.
ఈ చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత రెవెన్యూ అధికారులపైనే ఉందన్నారు. రెవెన్యూ అధికారులను ప్రజలకు చేరువ చేయాలనేదే మా ఉద్దేశ్యమని తెలిపారు.
గత పాలకుల్లా మిమ్మల్ని ప్రజల ముందు దోషులుగా నిలబెట్టే ఆలోచనకు మేం వ్యతిరేకమని, ఆనాటి ముఖ్యమంత్రి రెవెన్యూ అధికారులపై అసెంబ్లీ సాక్షిగా ఏం మాట్లాడారో మీకు తెలుసు, మేం అవినీతికి పాల్పడే వ్యక్తులపైన కఠినంగా ఉంటాం.. కానీ వ్యవస్థపై కాదని, మేం చేసే తప్పులకు మిమ్మల్ని దోషులుగా నిలబెట్టే విధానానికి నేను వ్యతిరేకమని ఆయన తెలిపారు.
భవిష్యత్ లో ఆధార్ లాగే భూమికి సంబంధించి భూధార్ తీసుకొస్తాం, రాబోయే రోజుల్లో వ్యవసాయ భూములను సర్వే చేసి కొలతలు వేసి హద్దులు గుర్తిస్తాం, రెవెన్యూ అధికారులపై దురుద్దేశంతో కొందరు కల్పించిన అపోహలను తొలగిద్దామని సూచించారు. కలెక్టర్లు ప్రతీ మండలంలో పర్యటించాలని ఈ వేదికగా స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నా అందరి సహకారంతో చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారులు కేశవ రావు, షబ్బీర్ అలీ, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల విజయ లక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, ఆరికె పూడి గాంధీ ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు అదనపు కలెక్టర్లు ఆర్డీవోలు ఎమ్మార్వోలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** రాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమాజంలో నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు.

## వరంగల్ సభకు ఉత్సాహంగా కదలండి: వద్దిరాజు






**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ కు పార్టీ కార్యకర్తలు కొత్త ఉత్సాహంతో బయలుదేరాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. సోమవారం బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై, ఏప్రిల్ 27 సభ విజయవంతానికి గురించి దశా నిర్ధేశం చేశారు. ఇచ్చారు. పండుగ వాతావరణంలో జరుగుతున్న ఈ సభ తెలంగాణ చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించబోతోందని ఆయన చెప్పారు. అధికార కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందని, బీఆర్ఎస్ ను దూరం చేసుకుని తప్పు చేశామని ప్రజలంతా పశ్చాత్తాప పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. అడగని పథకాలు సైతం ఆచరణలో అమలు చేసి చూపించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. వరంగల్ సభకు వాహనాల ఏర్పాటు, సదుపాయాల కల్పన పై జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ సమీక్షించారు. ఆ రోజు గ్రామ గ్రామాన పార్టీ జెండాలు ఆవిష్కరించుకుని, వరంగల్ బయలుదేరాలని సూచించారు. తొలుత అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు నివాళులు అర్పించారు. అనంతరం వరంగల్ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను నేతలు ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు శీలం కవిత, గ్రామ సర్పంచ్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే హక్కులు, పదవులు

**తెలంగాణ ముచ్చట్లు :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతో నే సమాజంలో హక్కులు, పదవులు, బాధ్యత లు లభిస్తున్నాయని కలెక్టర్ తేజ్సనందలాల్పవార్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భం గా జిల్లాకేంద్రంలోని ఖమ్మంక్రాస్ రోడ్డు అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యేలు జగదీషరెడ్డి, మం దుల సామేల్, ఎస్పీ నర్సింహలతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా ఉ న్న అంబేద్కర్ ఎలాంటి పక్షపా తం లేకుండా రాజ్యాంగాన్ని రచించారన్నారు. దేశంలో, ప్రపంచంలో ఎటువైపు చూసినా అంబేద్కర్ మార్క్ కనిపిస్తోందన్నారు. మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీషరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ మే దేశానికి శ్రీరామరక్షని గుర్తుచేశారు. హైదరాబాద్లో 125 అడుగుల విగ్రహాన్ని బీఆర్ఎస్ హ యాంలో నిర్మించామని గుర్తుచేశారు. తుంగతు ర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతో ప్రతి ఒక్కరి కీ న్యాయం జరుగుతుందన్నారు.

# బడుగు బలహీన వర్గాల కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహా వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### పలుచోట్ల అంబేద్కర్ జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్న మువ్వా, రాంరెడ్డి, మల్లిబాబు యాదవ్,





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలు దేశ వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్న నేపథ్యంలో సోమవారం నాడు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలోని అంబేద్కర్ సెంటర్, రాయ గూడెం బండిపాడు సాతాను గూడెం, పింజరమడుగు గ్రామాలలో ఘనంగా జరిగాయి. పలుచోట్ల జరిగిన ఈ కార్యక్రమాలలో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి చైర్మన్ మువ్వా విజయబాబు, తెలంగాణ రాష్ట్ర అగ్రిటెక్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి , డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, పిఎసిఎస్ చైర్మన్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14వ తారీఖున అట్టడుగు వర్గాలకు చెందిన నిరుపేద కుటుంబంలో జన్మించి, ఆనాటి బ్రిటిష్ వారు మత ఛాందసుల దుర్మార్గానికి అంటరాని వాడిగా వెలివేసినప్పటికీ దీక్షతో పట్టుదలతో దొంగ చాటుగా ఉండి, రాత్రిపూట వీధిలైట్లలో చదువుకొని, కొంతమంది దాతలు సహకారంతో ఇతర దేశాలకు వెళ్లి ఉన్నత చదువులు చదివి వచ్చి న్యాయవాదిగా, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటం చేయడం జరిగింది. జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని స్వతంత్ర భారతంలో తొలి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేశారని, తర్వాత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అవకాశం మేరకు మన దేశానికి దిశా నిర్దేశం చేయడానికి రాజ్యాంగాన్ని రచించడానికి అవకాశం వచ్చింది. ఎన్నో రాజకీయ వేదికల మీద అట్టడుగు బడుగు బలహీన వర్గాల వారి దుస్థితిని గురించి అంటరానితనం గురించి అవమానాల గురించి, బలహీన వర్గాల వారి పై జరుగుతున్న అన్యాయాలను ప్రస్తావనకు తెచ్చి ఒకరకంగా బడుగు బలహీన వర్గాల తరపున ఒక విప్లవవాదిగా, నిరంతరం కృషి చేసిన మహా వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వక్తలు కొనియాడారు. ఈరోజు బడుగు బలహీన వర్గాల వారు అనుభవించే రిజర్వేషన్లు ఆ మహానుభావుడు పెట్టిన భిక్షాన్ని చెప్పుకోవాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. తాను రచించిన రాజ్యాంగాన్ని అనుసరించి ప్రపంచ దేశాలు కూడా అతని మార్గదర్శకం చేసుకుని రాజ్యాంగాలు తయారు చేయడం జరిగింది. ఈనాడు కొంతమంది రాజకీయ నాయకులు రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేయటం చాలా దుర్మార్గమని ఆరోపించారు. ప్రపంచ మార్గదర్శకుడుగా కూడా ప్రసిద్ధి ఎక్కాడు. అలాంటి వ్యక్తిని స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవల్సిందిగా పిలుపునిచ్చారు.రాజ్యాంగ రచన కమిటీ అధ్యక్షుడు లాంటి పెద్ద అవకాశం కల్పించి, ఈనాటికీ బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతకు పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే కృషి చేస్తుందని వివరించారు. ఈరోజు నుండి ఎస్సీ వర్గీకరణ జరిపి భారతదేశంలోనే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నదని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గింజల నర్సిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, దొడ్డిగర్ల సుందరం, బానోత్ నరసింహ నాయక్, నీరుడు రమేష్, నీరుడు నరేష్, మోదుగు ఆనందరావు గుజ్జర్లపూడి రాంబాబు నల్లమోతు లక్ష్మయ్య, మోదుగు ప్రభాకర్ పుచ్చకాయల వెంకటేశ్వర్లు, దుగ్గిన్ని కృష్ణ, దమ్మాలపాటి సత్యం రాకేష్,శీలం పుల్లయ్య, భూక్య నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాద్, గుగులోతు రవి, ఉబ్బని నాగార్జున, య లమద్దినరసింహారావు మామిళ్ల చిన్న నరసయ్య, నాగండ్ల పిచ్చయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య, ఉబ్బని రాము ఉబ్బని ప్రసాదు పరిమిశెట్టి సాంబయ్య, చిన్నబోయిన సత్యం, వీరబాబు, కృష్ణ సత్తి చిట్టిబాబు, గుండ్ల వెంకన్న, బాబు, గోలు,వెంకట నరసయ్య, తురక దాసు తురక రవి మరియు మరియు పింజరమడుగు అంబేద్కర్ విగ్రహ స్థాపక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రియుడు ని హత్య చేసిన ప్రియురాలు అరెస్ట్ .. రిమాండ్ కు తరలింపు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**ఖమ్మం నగరంలోని నేతాజీ నగర్ ప్రాంతంలో నివాసం వుంటున్న మడికంటి లావణ్య 35 సం,, (స్వ గ్రామం రాఘవాపురం , చింతలపూడి మండలం ఏలూరు జిల్లా,ఆంధ్రప్రదేశ్ )
అనే మహిళ తన భర్త తో గొడవల వలన విడిపోయి ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో ఓ అపార్ట్ మెంట్ లో తన తండ్రి తో కలిసి ఉండేవారు. ఏడాది క్రితం లావణ్య వాళ్ళ తండ్రి మరణించారు. అప్పటికే కొసనా రవి ప్రసాద్ అనే వ్యక్తి ఆమె కు పరిచయం అయ్యి , ఇద్దరు కలిసి సత్తుపల్లి లో కిరాయికి రూమ్ తీసుకోని సహ జీవనం సాగిస్తున్నారు. గత 5 నెలల క్రితం ఖమ్మం నేతాజీ నగర్ కు వచ్చి ఇల్లు అద్దెకు తీసుకోని టైలరింగ్ పనులు చేస్తూ ఇద్దరు కలసి ఉంటున్నారు. ఇద్దరి మద్య తరుచు గొడవలు జరుగుతున్నాయి. ఏప్రియల్ 6 వ తేదిన కొసనా రవి ప్రసాద్ సాయంత్రం పూట బాగా మద్యం త్రాగి వచ్చి అనుమానంతో లావణ్య తో గొడవ పడ్డాడు. సుమారు రాత్రి 7:00 నుండి 8:00 గంటల మద్య ఇద్దరు బెడ్ రూమ్ లోనికి వెళ్లి పడుకున్నారు. అతను లావణ్య కుడి చెయ్యి పై గాట్టిగా కొరికాడు. అతని భాదలు తట్టుకోలేక అతన్ని చంపాలనే ఉదేశ్యంతో బనియన్ తో మెడ కు గట్టిగా బిగ్గించి ఊపిరి ఆడకుండా చేసి కాళ్ళ తో తన్నగా అతను క్రింద పడి చనిపోయినాడు. ఆదివారం నిందుతురాలును ఆరెస్ట్ చేసి కోర్ట్ లో హాజరు పర్చడం జరిగిందని ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్ తెలిపారు.

## అంబేద్కర్ ఖమ్మం ప్రవేట్ హాస్పిటల్ పిఆర్ఓ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** ప్రవేట్ హాస్పిటల్ అంబేద్కర్ పిఆర్ఓ సేవా సంఘ ఆధ్వర్యంలో ఆర్థిక వేత్త , రాజనీతిజ్ఞుడు , భారత రాజ్యాంగ రూపకర్త , ఈ శతాబ్దపు మహామేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఐఎంఏ అధ్యక్షులు కంభంపాటి నారాయణ , జిల్లా వైద్య విధాన పరిషత్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ , బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వరరావు , డాక్టర్ లు రణదేవ్ , రవికుమార్ , స్థానిక కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు . అనంతరం కేక్ కట్ చేసి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు . ఈ ర్యాలీ మామలే గూడెం కార్యాలయం నుండి గవర్నమెంట్ హాస్పిటల్ వరకు నిర్వహించారు . హాస్పిటల్ లో రోగులకు మజ్జిగ ప్యాకెట్లు , పండ్లు పంపిణీ చేయడం జరిగినది . ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బచ్చలకూరి బాలరాజు , జిల్లా అధ్యక్షుడు కాకర్లమూడి అనిల్ కుమార్ , ఉపాధ్యక్షులు కళ్యాణ్ , గౌరవ సలహాదారులు వై వి రత్నం , సాగరు , శ్రీను , నాగరాజు , మంగపతి , మాజీ అధ్యక్షులు వెల్తూరి వెంకట్ , ప్రధాన కార్యదర్శి రెంటాల శివ , శశి , స్టాలిన్ , సాదిక్ , గుమ్మడి వీరభద్రం , వీర కుమారు , రవి , మరియు యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

## టి డబ్ల్యూ జె ఎఫ్ నేతలు శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్ ల పిలుపు.






**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
భారత రాజ్యాంగ నిర్మాత
డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని టి డబ్ల్యూ జె ఎఫ్ నేతలు శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, కూరాకుల గోపి, మాధవ్ చౌదరి, సివిఆర్ శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు. సోమవారం సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలోని జడ్పీ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను భారత రాజ్యాంగ పితామహుడిగా పిలుస్తారని, ఏప్రిల్ 14న మహనీయుని జయంతిని దేశవ్యాప్తంగా జరుపుకుంటారని అన్నారు.. 1891లో మధ్యప్రదేశ్లోని మోవ్లో ప్రాంతంలో జన్మించిన డాక్టర్ అంబేద్కర్ ఒక న్యాయవాది, ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్త, భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి. ఆయన భారత రాజ్యాంగాన్ని రూపొందించిన ముసాయిదా కమిటీకి చైర్మన్ గా ఉన్నారని వారు గుర్తు చేశారు.తన జీవితకాలంలో, అంబేద్కర్ దళితుల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు అని వారు ఆయన సేవలను కొనియాడారు. 1932లో పూనా ఒప్పందంపై సంతకం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, ఇది దళితులకు శాసన సభలలో ప్రాతినిధ్యం వహించడానికి వీలు కల్పించిందని అన్నారు. అంబేద్కర్ జయంతిని అనేక భారతీయ రాష్ట్రాల్లో ప్రభుత్వ సెలవుదినంగా పాటిస్తారనీ, ర్యాలీలు,, సెమినార్లు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఘనంగా జరుగుతాయని వారన్నారు.. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ నేతలు జిల్లా నేతలు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, ఎస్ కే జానీ పాషా, కెవి, సాగర్, దిశా మూర్తి, అంజాద్, కెమెరామెన్లు అర్షద్, జాకీర్ , ఫయాజ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..



వక్ఫ్ సవరణ చట్టం ను వెంటనేఉపసంహరించుకోవాలి
%-%టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి ...
వక్ఫ్ సవరణ చట్టం 2025 నుహౌహౌతక్షణమే ఉపసంహరించుకోవాలని, రాజ్యాంగ విరుద్ధమైన ఈచట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో పెట్టడం అత్యంత దురదృష్టకరం , ఎండోమెంట్ ,హౌహౌగురు ప్రబంధం కమిటీ , క్రైస్తవ మిషనరీలు , టీటీడీ , కాశీ బోర్డులకు వ్యతిరేకంగా బిల్లు రూపకల్పన జరిగిందని ఇది అశాస్త్రియం అని విమర్శించారు. దేశంలో వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఈవిషయంలో పెద్ద తప్పిదం చేసిందని విమర్శించారు.
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి, ఆమోదింప చేసుకున్న వక్ఫ్ చట్ట సవరణ ముస్లిం సమాజంకు , దేశ రాజ్యాంగానికి , ప్రజాస్వామ్యానికి తీరని నష్టానికి గురి చేస్తోందని ఆయన దుయ్యబట్టారు. ఇతర మత ధార్మిక బోర్డులలో లేని విధంగా వక్ఫ్ సవరణ చట్టం ప్రకారంహౌహౌవక్ఫ్ బోర్డులో ముస్లిం మేతరులకు స్థానం కల్పించడం చట్టవి రుద్దమని ఆయన విమర్శించారు.. ఇది ఆర్టికల్ 14 , 25 26 29 కు వ్యతిరేకం అని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా లిమిటేషన్ ఆక్ట్ చేర్చడంను తప్పు పట్టారు. అనంతరం ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు పిలుపునిచ్చిన ప్రకారం ఈ అంశంపై ప్రణాళికబద్ధంగా వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు.

# జగమెరిగిన మేధావి బాబా సాహెబ్ అంబెడ్కర్



**తెలంగాణ ముచ్చట్లు :**
భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ జగమెరిగిన మేధావి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం అంబెడ్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో, మైలారం, కొలనుపల్లి తదితర గ్రామాల్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలివాడలో పుట్టి భారతదేశానికే వన్నె తెచ్చిన మహనీయుడు అంబెడ్కర్ అని కొనియాడారు. సమ సమాజ నిర్మాణం కోసం ఆయన చేసిన కృషి చరిత్ర పుటల్లో నిలిచిపోయిందన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేపట్టిన పోరాటం మరువలేనిది అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు కోతి కళ్యాణ్, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, గబ్బెడ బాబు, భగవాన్, ఎండి నాయిమ్, వనజ రాణి, ఉల్లెంగుల యాదగిరి, గజ్జి శ్రీను, శశి, మురళి, సోమయ్య, కుమార్, బాబు, మహమూద్, పిరని ప్రవీణ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జార్జి రెడ్డి స్ఫూర్తితో సమానత్వ సమాజాన్ని స్థాపించుకోవాలి

## కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ సి. హెచ్. దినేష్ కుమార్
## కేయూలో కామ్రేడ్ జార్జిరెడ్డి 53 ఏళ్ల అమరత్వాన్ని స్మరించుకుంటూ మార్నింగ్ వాక్ కార్యక్రమం

**తెలంగాణ ముచ్చట్లు :** పి.డి.ఎస్.యు. వ్యవస్థాపకులు,ప్రగతిశీల విద్యార్థి ఉద్యమ నేత, ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జి రెడ్డి స్ఫూర్తితో కుల,మత,ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వ సమాజాన్ని స్థాపించుకోవాలని కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ సి. హెచ్. దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం కామ్రేడ్ జార్జి రెడ్డి 53 వర్ధంతిని స్మరించుకుంటూ పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో విద్యార్థులు,జార్జిరెడ్డి అభిమానులు, ప్రజాస్వామికవాదులు,పి.డి.ఎస్.యు. పూర్వ విద్యార్థులంతా కలిసి మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ దినేష్ కుమార్ కేయూ మొదటి గేటు వద్ద జెండా ఊపి ప్రారంభించగా పి.డి.ఎస్.యు. శ్రేణులు, విద్యార్థులంతా జార్జిరెడ్డికి లాల్ సలాం,జీనా హై తో మర్నాసికో కదం కదం పర్ లడ్ నా సికో,విద్య కాషాయీకరణ,ప్రైవేట్,కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుదాం,శాస్త్రీయ విద్యను సాధిద్దాం,దేశంలో మతోన్మాద ఫాసిజాన్ని ప్రతిఘటిద్దామంటూ పెద్దపెట్టున నినాదాలు చేస్తూ కేయూ రెండవ గేటు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం విద్యార్థులనుద్దేశించి కె.యు. ప్రొఫెసర్ సి. హెచ్. దినేష్ కుమార్, పి.డి.ఎస్.యు. పూర్వ విద్యార్థులు ఆస్నాల శ్రీనివాస్,హన్మకొండ బార్ కౌన్సిల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు తీగల జీవన్,నున్న అప్పారావు, ముల్క రవి,పి.డి.ఎస్.యు. రాష్ట్ర నేతలు మొగిలి వెంకట్ రెడ్డి,బి.నరసింహారావు,ఇ.విజయ్ ఖన్నా లు ప్రసంగించారు.నేటి విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలని కోరారు.
బిజెపి మోడీ ప్రభుత్వ హయాంలో దేశంలో పెరిగిపోతున్న మతోన్మాద ఫాసిజన్ని అడ్డుకోవాలంటే,ప్రగతిశీల ఉద్యమాలను, భావజాలాన్ని మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.కామ్రేడ్ జార్జి రెడ్డి భౌతికంగా దూరమై 53 ఏళ్లు గడిచినప్పటికీ నేడు వ్యవస్థ మార్పు కోసం జరుగుతున్న పోరాటాల్లో,విద్యార్థి ఉద్యమాల్లో నిత్యం స్ఫూర్తిదాయకంగా వెలుగొందుతున్నాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. పూర్వ విద్యార్థులు సూత్రపు అనిల్, రూపేష్, మైదం పాణి లతో పాటు పి.డి.ఎస్.యు. నేతలు మిశ్రీన్ సుల్తానా,రాచకొండ రంజిత్,వినయ్, బి.బాలు,వి.కావ్య,వంశీ,అనూష,అర్జున్,ముషారఫ్, గణేష్,యాదగిరి,లోకేష్,పవన్ కళ్యాణ్,శంకర్, సంగీత,నాగరాజు,ప్రశాంత్,రాజ్ కుమార్,అక్షర, తదితరులు పాల్గొన్నారు.




# డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- అక్రమ నిర్మాణాలకు అనుమితిచ్చిన మున్సిపల్ అధికారులను సస్పెండ్ చేయాలి
- నాలుగేళ్లుగా ఫిర్యాదులు చేసిన పట్టించుకోని జిల్లా అధికారులు
- విలేకరుల సమావేశంలో సేవా అధ్యక్ష కార్యదర్శులు కొణిదెన మురళి, బి లక్ష్మారెడ్డి ఆవేదన




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామంలో టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కొనుగోలు చేసిన 55 ఎకరాల భూమిలో కొంత భాగాన్ని కొందరు అక్రమ పద్దతిలో నకిలీ పహాణి సృష్టించి డబుల్ రిజిస్ట్రేషన్ చేసినవారు, చేయించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు 'స్మాల్ ఎంటిటైటెట్స్ వెల్ఫేర్ అసోసియేషన్' (సేవా) అధ్యక్ష, కార్యదర్శులు కొనిదెన మురళి, బి. లక్ష్మారెడ్డి లు ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామ సర్వేనెంబర్ 138 నుండి 145, 159, 160 లలో 55 ఎకరాల భూమిని టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ వారు 1987 సంవత్సరంలో అట్టి భూమిని కొనుగోలు చేసి, ప్లాట్లుగా విభజించి ఉద్యోగులకు ఇవ్వడం కోసం రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. కాగా వీటిలో కొంత భాగాన్ని కొందరు వ్యక్తులు నకిలీ పహాణిలు సృష్టించి ఖమ్మం జాయింట్ సబ్ రిజిస్టార్ సహకారంతో 2018-19 సంవత్సరంలో అక్రమ పద్ధతిలో డబుల్ రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా డబుల్ రిజిస్ట్రేషన్ చేయడం, దానికి ఖమ్మం కార్పొరేషన్ అధికారులు కూడా అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం పిఎమ్ఎల్ఏ - 2002 చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై విచారణ చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 'భూ భారతి' చట్టం వచ్చిన నేపథ్యంలో ఇప్పటికైనా జిల్లా అధికారులు విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. 1987లో ఇంటి నిర్మాణం కోసం భూమిని కొనుగోలు చేసుకున్న కొందరు చిరుద్యోగులు నేడు ఆ భూమిలో సొంత ఇల్లు నిర్మించుకోలేని పరిస్థితిలో ఉన్నారు. పదవీ విరమణపొంది ఆర్థిక, శారీరక ఇబ్బందుల్లో ఉన్నారని, వారి పరిస్థితిని అర్థం చేసుకొని న్యాయం చేయాలని వారు కోరారు.

## వీ.కోట సీనియర్ నాయకులు రూహుల్లా కుమార్తె నిఖాలో మాజీ మంత్రి,ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి



తెలంగాణ ముచ్చట్లు : :సీనియర్ నాయకులు రూహుల్లా కుమార్తె నిఖా కార్యక్రమానికి మాజీ మంత్రి,పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి హాజరయ్యారు.సోమవారం చిత్తూరు జిల్లా వికోట మండల కేంద్రంలోని ఆగా కళ్యాణ మండపంలో జరిగిన టీడీపీ మైనారిటీ సీనియర్ నాయకులు రూహుల్లా కుమార్తె నిఖా కార్యక్రమానికి మాజీ మంత్రి, పలమనేరు నియోజకవర్గం శాసనసభ్యులు ఎన్ అమర్నాథ్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వాదించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు,వికోట మండల అధ్యక్షులు ఏ.ఎం.రంగనాథ్, ఆర్.రాంబాబు నాయుడు,పార్టీ సెక్రటరీ ఈశ్వర్,పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వంద పడకల ఆసుపత్రిగా వి. కోట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి

### మెరుగైన సేవలందించి మంచి పేరు తేవాలి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి





తెలంగాణ ముచ్చట్లు : :చిత్తూరు జిల్లా వీ.కోట మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రిని 30 పడకల నుంచి వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయనున్నట్లు పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు.ఈ మేరకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుల ప్రమాణస్వీకరోత్సవ కార్యక్రమం సోమవారం జరిగింది.ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఆసుపత్రి ఆవరణలో ఆయన మొక్కలను నాటారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గా సభ్యులు ధీరజ్,సుకన్య,పద్మ నాభంలతో కలసి ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వీ.కోట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో నమోదు అవుతున్న ఓపి ఆధారంగా ఈ ఆసుపత్రిని అభివృద్ధి చేయాల్సిన అవశ్యకత ఉందన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది అని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా ఆసుపత్రిని వంద పడకలకు పెంచే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇక ఈ ఆస్పత్రికి రాష్ట్రంలోనే మంచి గుర్తింపు ఉందని ఇక్కడి వైద్యులు,సిబ్బందితోపాటు ప్రస్తుత కమిటీ సభ్యులు సమన్వయంతో మెరుగైన సేవలందించి మరింత మంచి పేరుని తీసుకొచ్చేందుకు కృషి చేయాలని సూచించారు.ఇక ఆసుపత్రిలో అవసరమైన అన్ని సౌకర్యాలను తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రధానంగా సేవలకు తగిన విధంగా సిబ్బంది నియామకం,ఆస్పత్రి ఆవరణలో తాగునీటి సౌకర్యం,పోస్టుమార్టం గది ఏర్పాటు తదితరులకు కృషి చేస్తామన్నారు.తదనంతరం ఆసుపత్రి వైద్యులు,సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశమై సమస్యలపై క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు రామచంద్ర నాయుడు,పార్టీ అధ్యక్షులు రంగనాథ్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ గౌడ్,సీనియర్ నాయకులు రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలి

### వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ జర్నలిస్టులపై పక్షపాత వైఖరి సరైన పద్ధతి కాదు



తెలంగాణ ముచ్చట్లు : :జర్నలిస్టులకు తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ డిమాండ్ చేశారు.సోమవారం గ్రేటర్ వరంగల్ నగరంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని తూర్పు నియోజకవర్గం జర్నలిస్టులు చేపట్టిన నిరసన దీక్షకు వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ సంఘీభావం తెలిపి దీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి తూర్పు నియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు.ఇల్లు నిర్మించిన తర్వాత అందించకుండా జాప్యం చేయడం తగదని అన్నారు.జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలన్నారు.లేకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులకు మద్దతుగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానకర్తలైన జర్నలిస్టులను ఇబ్బందులకు గురి చేయడం సరైన పద్ధతి కాదని నిత్యం వార్తల సేకరణలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కలం కార్మికులైన జర్నలిస్టులను ప్రభుత్వం ఇబ్బందులు పెట్టడం మానుకోవాలని సూచించారు.వరంగల్ లో నిర్మించిన ఇండ్లను తక్షణమే అర్హత జాబితా ప్రకారం అందించాలన్నారు.రాజకీయ నాయకుల మెప్పు కోసం జాప్యం చేయడం తగదని హితువు పలికారు.

## భావితరాలకు ఆదర్శప్రాయుడు బిఆర్.అంబేద్కర్

- న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్
- అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన న్యూ పవర్ కుంగ్ ఫు విద్యార్థులు

తెలంగాణ ముచ్చట్లు : :నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని, ఆయన యావత్ ప్రపంచానికి ఆదర్శనీయమని షాద్ నగర్ పట్టణ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ అభివర్ణించారు.భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఫరూక్ నగర్ గోల్డెన్ పార్క్ ముందర ఉన్న అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవభారత నిర్మాణంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైందన్నారు.ఈ కార్యక్రమంలో న్యూ పవర్ కుంగ్ ఫు విద్యార్థులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో పునరంకితమై పని చేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం

- అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది
- అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించిన వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



తెలంగాణ ముచ్చట్లు : :ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ముందుకెళ్తోందని,ఆ మహనీయుడి ఆశయ సాధన కోసం బీజేపీ పునరంకితమై పనిచేస్తుందని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తెలిపారు.సోమవారం బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఎస్సీ మోర్చా వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో పోచంమైదాన్ నుండి కాశిబుగ్గ సెంటర్ వరకు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని నినాదాలు చేస్తూ పాదయాత్ర నిర్వహించారు. అనంతరం కాశిబుగ్గ జంక్షన్ లో అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు అజ్మీర సీతారాం నాయక్,మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, పదాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని అన్నారు. అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనివ్వకుండా ముంబైకి వారి పార్థివదేహాన్ని తరలించి,ఆ తరలింపుకయ్యే విమాన ఛార్జీల బిల్లులు చెల్లించాలని అంబేద్కర్ సతీమణికి బిల్లులు పంపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ,పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనా విధానాన్ని బలపరిచిన అంబేద్కర్ కు,ఆయన ఆలోచనలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం తగిన గౌరవం ఇస్తోందని, భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేయడంతో పాటు,దళితుడైన రామ్ నాథ్ కోవింద్ ను,ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్ము లను రాష్ట్రపతి చేసిందని,అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ కు భారతరత్న కోసం బీజేపీ కృషి చేసిందని గుర్తు చేశారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా 12 మంది దళితులకు,27 మంది ఓబీసీలకు,8 మంది మహిళలకు మోదీ ప్రభుత్వం తమ కేబినెట్ లో చోటు కల్పించిందని అన్నారు.అంబేద్కర్ కలలను సాకారం చేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పరిచయం చేసిందని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కృషిని గౌరవించుకుంటూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని అంబేద్కర్ చిత్రపటాన్ని పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో పెట్టడం జరిగిందని అంబేద్కర్ జీవితానికి సంబంధించిన 5 ముఖ్యమైన ప్రదేశాలను బీజేపీ ప్రభుత్వం పంచతీర్థాలుగా వాటిని చారిత్రక,సాంస్కృతిక ప్రాముఖ్యత ఉన్న ప్రదేశాలుగా తీర్చిదిద్ది దేశ ప్రజలంతా ఆ ప్రాంతాలను సందర్శించి నివాళులర్పించే విధంగా అభివృద్ధి చేశామని బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతిని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోందనీ తెలిపారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పండుగ వాతావరణంలో విజయవంతం చేయాలని అన్ని వర్గాల ప్రజలను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ జిల్లా ఇంచార్జ్ రామిండ్ల బాబురావు, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజు,ఎస్సీ మోర్చా జిల్లా పదాధికారులు,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్,రత్నం సతీష్,వన్నాల వెంకటరమణ,కార్పొరేటర్ గందే కల్పన, బీజేపీ జిల్లా పదాధికారులు,వివిధ మోర్చా రాష్ట్ర,జిల్లా నాయకులు,జిల్లా నాయకులు,డివిజన్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల పట్ల హర్షం వ్యక్తం చేసిన తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు

తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ జీవో ను విడుదల చేయడం పట్ల తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం పర్వతగిరి మండల కేంద్రంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సామాజిక న్యాయమైన ఎస్సీ వర్గీకరణ జీవోను విడుదల చేయడం ఎంతో సంతోషకరమని డాక్టర్ బాబా సాహెబ్ ఆశయాలకు అనుగుణంగా ఈ జీవో విడుదల చేసినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఎస్సీలలో 59 కులాలను మూడు గ్రూపులుగా చేసి సామజిక న్యాయాన్ని అమలు చేసారని అన్నారు.ఈ వర్గీకరణ అమలుకై నిరంతరం 30 సంవత్సరాలు కృషి చేసిన మంద కృష్ణ మాదిగ కు,వర్గీకరణకు మద్దతు తెలిపిన అన్ని పార్టీలకు,సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA, Printed at Amulya Publications and Printers Graphics, H.No:2-19/1, Thatikayala, Dharmasagar, Hanmakonda, 506151 and Published at H.No:2-19/1, Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor: BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in